


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 25-10-2025 


## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం,అక్టోబర్ 24,ప్రజాజ్యోతి: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. 'నషాముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్‌లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

మిగతా 5లో...





## వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య

- రాంపూర్ గ్రామంలో విషాద ఛాయలు
- మృతదేహంతో రాస్తారోకో చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే
- మృతురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందించాలి

హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి : మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వనం శ్రీవర్షిత(15) పదో తరగతి విద్యార్థిని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగరలోని పివి రంగారావు గురుకులంలో శుక్రవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% రాంపూర్ గ్రామానికి చెందిన వనం తిరుపతి కుమార్తె శ్రీ వర్షిత వంగరలోని గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతుంది. దీపావళి సెలవుల తర్వాత గురువారం తిరిగి పాఠశాలకు వెళ్లింది. ఆరోజు ఉదయం శ్రీ వర్షిత తన తల్లిదండ్రులకు హాస్టల్లో ఉండలేకపోతున్నానని ఫోన్ చేసిందని తెలిపారు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే వంగరలోని గురుకుల పాఠశాలకు వెళ్లారు. వారు అక్కడికి చేరుకునే వరకే శ్రీ వర్షిత గురుకుల పాఠశాలలో గల డార్మెంటరీ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు.

మిగతా 2లో...



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి-వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

7 లో..

## రామాయణం వేడుకల్లో పాల్గొన్న

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**



**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కళాకారులు చేపడుతున్న రామాయణాన్ని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. పాల్గొని వారు చేస్తున్న రామాయణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. మాజీ ఎంపీటీసీ గూడెం జనార్దన్ రెడ్డి కళాకారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

**కోనరావుపేట: అక్టోబర్.24(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ళపెల్లి సత్యనారాయణగౌడ్ కుమార్తె ప్రణీత వివాహం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో జరుగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు, చంద్రయ్య గౌడ్, రంగు రాములు, లక్ష్మణ్, మహేందర్, మంతెన సంతోష్,అరవింద్ శివతేజ తదితరులు ఉన్నారు.



## పత్తి కూలీలపై తేనటీగల దాడి 15 మందికి తీవ్ర గాయాలు

**కోనరావుపేట: అక్టోబర్ 24. (ప్రజా జ్యోతి)** :కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 15 మంది పత్తి కూలీలపై తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యారు ఈ ఘటన కనగర్తి-సుద్దాల గ్రామాల మధ్య చోటుచేసుకుంది వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 15 మంది కూలీలు శుక్రవారం ఉదయం పత్తి చేనులో పత్తి తీస్తున్న క్రమంలో సమీపంలోని తేనె పట్టు నుంచి ఒక్కసారి తేనెటీగల గుంపు లేచి వారిపై దాడి చేశాయి తేనెటీగల దాడిలో తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు భయంతో పరుగులు తీశారు దాడిలో పలువురు కూలీలు స్పృహ కోల్పోయారు మరికొందరు తేనెటీగలు కుట్టడంతో నొప్పితో రోదిస్తూ కనిపించారు కూలీల ఆర్తనాదాలు విన్న స్థానికులు చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు వారి సహాయంతో గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు సకలంలో స్థానికులు స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది గాయపడిన వారిలో లావణ్య సుమలత దేవేంద్ర కర్ణ మమత లత తేజ శృతి మరో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు.




# వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య

**- రాంపూర్ గ్రామంలో విషాద ఛాయలు**

**- మృతదేహంతో రాస్తారోకో చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే**

**- మృతురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందించాలి**





**హుజురాబాద్, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి :** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వనం శ్రీవర్షిత(15) పదో తరగతి విద్యార్థిని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగరలోని పివి రంగారావు గురుకులంలో శుక్రవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% రాంపూర్ గ్రామానికి చెందిన వనం తిరుపతి కుమార్తె శ్రీ వర్షిత వంగరలోని గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతుంది. దీపావళి సెలవుల తర్వాత గురువారం తిరిగి పాఠశాలకు వెళ్లింది. ఆరోజు ఉదయం శ్రీ వర్షిత తన తల్లిదండ్రులకు హాస్టల్లో ఉండలేకపోతున్నానని ఫోన్ చేసిందని తెలిపారు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే వంగరలోని గురుకుల పాఠశాలకు వెళ్లారు. వారు అక్కడికి చేరుకునే వరకే శ్రీ వర్షిత గురుకుల పాఠశాలలో గల డార్మెంటరీ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. చదువుతోపాటు ఆటల్లో మొదటి స్థానంలో ఉండే శ్రీ వర్షిత ఆత్మహత్య చేసుకోవడం పట్ల తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు విలపించిన తీరు పలువురుని కంటతడి పెట్టించింది. విద్యార్థిని శ్రీ వర్షిత ఆత్మహత్యతో గురుకులంలో, గ్రామంలో రాంపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. **- మృతురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందించాలి - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి** హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. శుక్రవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు తీసుకొని వచ్చి ఆందోళన చేపట్టారు. విద్యార్థిని మృతికి పాఠశాల ఉపాధ్యాయులే అని ఆయన ఆరోపించారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి బద్ధులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి డిమాండ్లను తెలియజేయగా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహంతో రాంపూర్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి రగడ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయలను అందజేశారు.

## తేనెటీగల దాడిలో గాయపడిన కూలీలను పరామర్శించిన

**మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**

**కోనరావుపేట: అక్టోబర్.24(ప్రజా జ్యోతి) :** కోనరావుపేట మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన మహిళలు పత్తి వేరడానికి వెళ్లిన సమయంలో తేనెటీగలు దాడి చేసి 15 మంది మహిళలు తేనెటీగల దాడికి గురయ్యారు ఈరోజు ఉదయం 8:30 గంటలకు వెంకటరావుపేట నుండి ఆటోలో కనగర్తి గ్రామానికి చెందిన రైతు చేన్లో పత్తి వేరడానికి వెళ్లిన మహిళ కూలీలను చేన్లో ఉన్న తేనెటీగలు చుట్టుముట్టి దాడి చేయడం తో18 మంది మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కు తెలపడంతో వెంటనే వేములవాడ ఏరియా ఆసుపత్రి సిరిసిల్ల ఆసుపత్రి సూపరిండెంట్లకు ఫోన్ చేసి తేనెటీగలో దాడిలో గాయపడిన మహిళలకు మెరుగైన వైద్యము అందించాలని ఆదేశించడంతో స్పందించిన ప్రభుత్వ వైద్యులు , వైద్య సేవలను పూర్తిస్థాయిలో అందించారు వైద్య చికిత్స పొందుతున్న మహిళలను కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాలుక సత్యం వేములవాడ సిరిసిల్ల సుద్దాల హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మహిళలను ఓదార్చి వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరరూ అతని వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి నాయకులు నేరటి సంజీవ్ రవి బుర్ర రమేష్ గౌడ్ సిద్ధిరాములు ఎర్రవెల్లి విజయ్ బొడ్డు రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రిగా వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రవీందర్ రెడ్డి కుమ్మరి మల్లయ్య తదితరులు ఉన్నారు.



# బీసీలకు రక్షణ చట్టాలు కల్పించాలి

**బీసీ ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ యూసుఫ్**

**జమ్మికుంట,అక్టోబర్24 ( ప్రజాజ్యోతి ):** ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగానైతే రక్షణ చట్టాలు ఉన్నాయో అదే మాదిరిగా బీసీలకు కూడా రక్షణ చట్టాలు కల్పించాలని బీసీ ముస్లీం( ఏ బి ఈ ) తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ యూసుఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ, షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ తో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ యూసుఫ్ మాట్లాడారు. అత్యంత వెనకబడిన బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో ఉప వర్గీకరణ చేసి రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు సంబంధించిన బడ్జెట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్, కార్పొరేషన్ పదవుల్లో సామాజిక న్యాయం పాటించి బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు దామాషా ప్రకారం నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది

**-కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు -**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 24:** ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారంజూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం నుండి కుర్మపల్లి వరకు నూతన బీ.టీ రోడ్డు నిర్మాణం కోసం ?1 కోటి రూపాయల నిధులతో ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మనం వెన్నంటుండి రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకునే విధంగా ఉండాలన్నారు. పెద్దాపూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారి మెజారిటీతో గెలిపించుకొని గ్రామ అభివృద్ధి చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎస్సి. డిఈ. ఏఈ. ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి వడ్లు కొనుగోలు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్


**రైస్ మిల్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**



**ముస్తాబాద్: అక్టోబర్ 24( ప్రజా జ్యోతి ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గల ఓ రైస్ మిల్ యజమాన్యం రైతుల నుండి పచ్చి వడ్లు కొనుగోలు పేరుతో నట్టేట్లా ముంచుతున్న వైనం రైతులు ఆవేదన చెందారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైస్ మిల్ యాజమాన్యం వచ్చి వడ్లు కొనుగోలు చేస్తామంటూ మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన కూడలిలలో పచ్చి వడ్లు కొనుగోలు చేస్తామంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా రైతులు తమ కష్టాలు తప్పుతాయని నమ్మి పండించిన పంటను గిట్టుబాటు ధర కాకుండా 1800 రూపాయలకు క్వింటాల్ చొప్పున కొనుగోలు చేస్తామని యజమాన్యం రైతులకు తెలుపగా పలువురు రైతులు తమకు పండించిన పంటను వర్ష ప్రభావ పరిస్థితిల వలన రైస్ మిల్లర్లకు తీసుకువెళ్తే రైస్ మిల్ కు ట్రాక్టర్ లో సంచులు లేకుండా నింపుకొని వచ్చిన తర్వాత యజమాన్యం వెయిట్ బిడ్జ్ చేసి తరువాత ఒక్కొక్క డెభై కిలోల సంచికీ లెక్కన రెండు నుంచి మూడు కిలోల ధాన్యాన్ని తరుగు రూపంలో దోసుకుంటున్నారని అలాగే క్యాష్ కటింగ్ గుమస్తా కటింగ్ అంటూ వివిధ రూపాల్లో రైతులను దోచుకుంటున్నారని పలువురు రైతులు ముస్తాబాద్ మండల కేంద్రంలో నిరసన తెలుపుతూ మీడియాకు తెలిపారు ఇట్టి విషయంపై పలువురు రైతులు మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు కుంభాల రాజు బైతి మల్లేశం కంకణాల రాజు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పచ్చి వడ్ల కొనుగోలు ద్వారా రైతులను మోసం చేస్తున్న రత్నవి రైస్ మిల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# కొనుగోలు కేంద్రాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మర్రి ఓదెలు**



కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మర్రి ఓదెలు అన్నారు. మానకొండూర్ మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలో శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గట్టుదనపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఓదెలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని దొడ్డు రకం వరి ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలు, సన్న రకం వరి ధాన్యానికి అదనంగా 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, పార్టీ నాయకులు ఆకుల నరసింగారావు, పాంద్రాల కనక రాజేశం, నీరటి మొగిలి, కనకం కొమురయ్య, ఎగోలపు శ్రీనివాస్, సంపత్ ,మదనయ్య, రాజయ్య ,మహేష్ ,ఏపిఎం రాజేందర్, సిసి జ్యోతి, సి ఎ లు స్రవంతి, స్వర్ణలత, వివోలు విజయ, తిరుమల, మార్కెట్ డైరెక్టర్లు సహదేవ్, ఓదెలు, రాజు ,అంజయ్య ,కనకం కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలు అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా పంచాయతీ అధికారి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 24:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ డి ఓ సి మీటింగ్ హాల్లో జిల్లా పంచాయతీ అధికారి అధ్యక్షతన, బిల్ కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు మండల పంచాయతీ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో టాక్స్ కలెక్షన్, సానిటేషన్, విజిబుల్ క్లీన్లినెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్, సేగ్రిగేషణ్ షెడ్ నిర్వహణ, ఫాగింగ్, సిటిజెన్ సర్వీసెస్, ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, డ్రింకింగ్ వాటర్ ఇష్యూస్, క్లోరినేషన్, రికార్డుల నవీకరణ, డిఎస్ఆర్ ఏపీపీ వినియోగం పీఎం ఏవై(జి) వంటి అంశాలపై చర్చించబడింది. జిల్లా పంచాయతీ అధికారి గ మాట్లాడుతూ, అధికారులు గ్రామస్థాయిలో శుభ్రత,వంద శాతం పన్నుల వసూళ్లు ప్రజా సేవల అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే పై ఎజెండా అంశాల అమలులో ఏ నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని చెప్పటం జరిగింది. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారులు పెద్దపల్లి మంథని, ఈఈ హౌసింగ్ మరియు ఈఈ మిషన్ భగీరథ పాల్గొన్నారు.

# జీతాలు ఇప్పించండి సార్

**ఎంపీడీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతిపత్రం**

**కోనరావుపేట: అక్టోబర్.24(ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా జీతాలు లేవని,తమకి వెంటనే జీతాలను ఇప్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. కోనరావుపేట మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించి తమకు వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కోశాధికారి తాడు తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ సరిత,జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్ళపల్లి శశికాంత్,సహాయ కార్యదర్శి నరేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ల తదితరులు పాల్గొన్నారు.



# తేనెటీగల దాడిలో గాయపడిన కూలీలను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

**కోనరావుపేట: అక్టోబర్.24(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 15 మంది పత్తి రైతులు పని నిమిత్తం కనగర్తి-సుద్దాల గ్రామాల మధ్య ఉన్న చేనులోకి వెళ్ళగా తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సిరిసిల్ల ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు ఆయన సూచించారు. వారి వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు చంద్రయ్య సంతోష్,లక్ష్మణ్,మహేందర్, శివతేజ తదితరులు ఉన్నారు.



# యువకులు క్రీడలు అలవర్చుకోవాలి

**బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభించిన చైర్మన్ రూప్ల నాయక్.**



**ధర్మారం,అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి న్యూస్):** భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,మై భారత్ పెద్దపల్లి జిల్లా,యువతరంగ్ యూత్ అసోసియేషన్ ధర్మారం ఆధ్వర్యంలో ధర్మారం,ఎలిగేడు మండలాల బ్లాక్ స్థాయి పోటీలను ధర్మారం మండలం నంది మేడారంలోని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాట్లు చేయగా శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తో కలిసి ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్ క్రీడాపోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ రూప్లనాయక్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగాదృఢంగాఉండేందుకు క్రీడలను అలవర్చుకోవాలన్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో క్రీడాకారులకు అవసరమైన వసతులు సమకూరుస్తామని అన్నారు.బాలురకు వాలీబాల్,కబడ్డీ, షటిల్,బాడ్మింటన్,చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్ పుట్, పోటీలు నిర్వహించారు.ఈ పోటీలు రెండు రోజులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధికారి బనాల ప్రవీణ్ కుమార్,మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనుదీప్,జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు,రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్,యువతరంగ్ యూత్ అధ్యక్షుడు బండవరం సుమన్,యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్ కుమార్, జుర్రు సతీష్,మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, క్రీడాకారులు,యువకులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

**ముస్తాబాద్: అక్టోబర్ 24( ప్రజా జ్యోతి ) :**ముస్తాబాద్ పట్టణానికి చెందిన



మానుక బుక్కయ తండ్రి మల్లయ వయసు 80 సం"అను అతడు గత కొంతకాలంగా టీబి షుగర్ వ్యాధులతో బాధపడుతూ మందులు వాడిన నయం అయితలేదని జీవితంపై విరక్తి చెంది ఆ వ్యక్తి తేది: 23 గురువారం రోజున ఎవ్వరు లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరి ఉంపెట్టుకొని చనిపోయాడని మృతి కొడుకు మానుక అప్పలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించామని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను శుక్రవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పాలకుర్తి సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్గా పాలకుర్తి సందీప్ ఎంపికయ్యారు,ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్గా విధుల్లోకి ఆయన చేరారు,విధుల్లో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సీపీ ఆకాంక్షించారు,సందీప్ వెంట ఆయన తండ్రి రిటైర్డ్ ఏ.సి.పి పాలకుర్తి కాశయ్య ఉన్నారు,



# సింగరేణి పూర్తి స్వాధీనం దిశగా రాజాపూర్ గ్రామం

**- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీపై పూర్తి విశ్వాసముందున్న కాంగ్రెస్ నాయకులు**

**రామగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** రాజాపూర్ గ్రామాన్ని సింగరేణి సంస్థ సగం మాత్రమే తీసుకుంటుందన్న వార్తలను గ్రామ కాంగ్రెస్ నాయకులు ఖండించారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 444 ఎకరాల భూమితో గ్రామం మొత్తాన్ని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకోబోతోందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను, వదంతులను ఎవరు నమ్మవద్దని సూచించారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో మంత్రి శ్రీధర్ బాబుని కలిసి, గ్రామ సమస్యను వివరించగా, న్యాయం చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన మాట పట్ల పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ



సమావేశంలో పుల్లెల కొమురయ్య, పుల్లెల సతీష్, కాల్వ శ్రీనివాస్, కలవేన శ్రీకాంత్, మాటేటి రవి, యండి ఛోటేమియా, కన్నూరి వెంకటి, నామని కొమురయ్య, కన్నూరి పర్వతాలు, ఉమ్మనవేన కుమార్, కన్నూరి శశి, గద్దం రోహిత్, మాటేటి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోలీస్ అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం

**-సర్కిల్ పరిధిలో యువత ముందుండాలి -సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి**

**సుల్తానాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నేడు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పోలీసుల తోపాటు యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీఐ కార్యాలయంలో మాట్లాడుతూ, రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా , పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఏ సి పి గజకృష్ణ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వహించే వారోత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఉదయం నిర్వహించే రక్తదాన శిబిరంలో పాల్గొనవచ్చునని వారోత్సవాలలో



భాగంగా పలు సేవ కార్యక్రమాలలో రక్త దానాన్ని సైతం నిర్వహిస్తున్నామని ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించేందుకు పోలీసులు, యువత ముందుకు వచ్చి రక్తాన్ని అందిస్తే అనేకమందికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించిన వారు అవుతారని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని జూలపల్లి ,ఎలిగేడు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ పరిధిలోని వారు పాల్గొనవచ్చునని ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని రక్తాన్ని అందిస్తే నూతన రక్తం సైతం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

# పత్తి మద్దతు ధరకి మొబైల్ యాప్ ఉపయోగించుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి భాస్కర్**

**ధర్మారం,అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని రైతులందరు పత్తి పంట మద్దతు ధరకు అమ్ముకోవడానికి "కపాస్ కిసాన్"అనే మొబైల్ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోని రిజిస్ట్రేషన్ ఓటిపి ద్వారా చేసుకోవాలని మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు.రైతులు ఆధార్



అనుసంధాన మొబైల్ నెంబర్ ద్వారా ఓటిపి తో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.మొబైల్ నెంబర్ మార్చుకోవాలంటే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి మార్చుకోవాలన్నారు. మరింత సమాచారం కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు.

# స్కానింగ్ సెంటర్లను డి ఎం హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 24: :** పెద్దపెల్లి పట్టణము లో గల స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ శుక్రవారం రోజునఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డా. ప్రసాద్ మెమోరియల్ లీలావతి నర్సింగ్ హోమ్, శ్రీదేవీ హాస్పిటల్, రమ హాస్పిటల్ ల యందు గల స్కానింగ్ కేంద్రాల ను పరిశీలించారు. రిజిస్టర్డ్ గైనకాలజిస్ట్ యే స్కాన్ లు చేస్తున్నారా, గర్భిణీ లకు స్కాన్ చేసిన వివరాలు రికార్డ్స్ యందు ఫారం ఎఫ్ యందు సరిగా నమోదు చేయు చున్నారా లేదా అని పరిశీలించారు. స్కానింగ్ కేంద్రాలలో "లింగ నిర్ధారణ చేయబడదు, ఇక్కడ ఆడ మగ అని చెప్ప బడదు" అని బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆడ పిల్లలు తక్కువగా పుడుతున్నారు అని, లింగ నిర్ధారణ ద్వారా గర్భస్థ శిశువు ఆడ పిల్ల అని తెలుసుకొనే ప్రయత్నం చేయ కూడదు అని, అది చట్ట ప్రకారం నేరం అని అన్నారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, అడిగిన వారికి చట్ట ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష 10 వేల రూపాయలు జరిమానా విధించ బడును అని అన్నారు. పుట్ట బోయే పిల్లలు ఆడ అయినా మగ అయిన సమానమే అని అన్నారు. ఆడ వారు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. సంతానం లేని వారి



సంఖ్య ఒక వైపు పెరుగుతూ ఉంటే, ఆడ పిల్లలు వద్దు అనుకోవడం మహా పాపం అని అన్నారు. యే స్కాన్ కేంద్రంలో నైనా లింగ నిర్ధారణ చేసినట్టు రుజువు అయితే కఠినమైన శిక్ష పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట వైద్య అధికారీ డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. 'నషాముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్‌లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడాన్ని ఆయన ప్రశంసించారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా చాలా మంది డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పనిచేస్తోందని, డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని సీపీ వివరించారు. డ్రగ్ సంబంధిత సమాచారం తెలిస్తే నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డి ఐ ఓ బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించవద్దు

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి**

**కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**

**కోనరావుపేట:అక్టోబర్.24(ప్రజా జ్యోతి):** దళారులకు దాన్యం వినియోగించవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు 2389 బి గ్రేడ్ ధాన్యానికి 2369 మద్దతు ధర ప్రజా పాలన ప్రభుత్వంలో కల్పిస్తున్నామని తెలిపారు అలాగే సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు రైతులు అధికారుల సూచన మేరకు 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు అనంతరం సుద్దాల గ్రామంలోని సౌడాలమ్మ బీరప్ప ఆలయంలో గ్రామంలోని రైతులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సకలంలో వర్షాలు పడి రైతులకు పంటలు బాగా పండాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు మొక్కారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా పాక్స్ పర్సన్ ఇన్చార్జి రాములువైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు మల్లారెడ్డి ప్రభాకరరెడ్డి మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు ఓసీ జేఏసి రాష్ట్ర కన్వీనర్ జగిడి బాపూరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉప్పుల గంగయ్య సత్యం నీరటి సంజీవ్ సుంకరి రెడ్డి నీరటి రవి బుచ్చి రాములు బొడ్డు రమేష్ బాలరాజ్ దొబ్బల దేవయ్య వంగాల శ్రీనివాస్ బుర్ర రమేష్ గౌడ్ మాసం సురేష్ ఎర్రవెల్లి విజయ్ ఉప్పుల అంజయ్య సిఈఓ రాజేశం అమర్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశాం

**వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన - మంత్రి అడ్లూరి**

**ధర్మారం,అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ పత్తిపాక ఆధ్వర్యంలో మల్లాపూర్,పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాలలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ...వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతులకు ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర ఇస్తుందన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం



రైతుల ఖాతాలో జమ చేయడానికి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్ల నాయక్,పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి,మండల శాఖ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,పత్తిపాక మాజీ సర్పంచ్ బద్దం సుజాత,ఏఎంసీడైరెక్టర్లు బద్దం గంగారెడ్డి,గంధం మహిపాల్,కోల శ్రీనివాస్,సింగిల్‌విండోడైరెక్టర్లుబద్దంరవీందర్‌రెడ్డి,జిల్లామానిటరి ంగ్ అధికారి సత్యనారాయణ,పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజేందర్, ఏదుల్ల అంజయ్య,సీఈఓబుచ్చయ్య,కరుణాకర్,హమాలీలు,రైతుల ు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:** ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో కనుగొని బాధితుడికి సెల్‌ఫోన్‌ను శుక్రవారం అప్పగించారు. రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దాడి ప్రణీత్ కుమార్ అనే వ్యక్తి ఈ నెల 17న తన సెల్ ఫోనును తీగలగుట్టపల్లిలో పోగొట్టుకొగా రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు, ఫిర్యాదు సేకరించిన పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోనును కనుగొని బాధితునికి శుక్రవారం అప్పగించారు, ఫోన్ రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అభినందించారు.



# వర్షం దెబ్బకు ధాన్యం తడిసి ముద్ద

**రంగు మారే ప్రమాదం ఉందని రైతుల ఆందోళన**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :** అకాల వర్షం రైతుల కష్టాలను ముంచేత్తేసింది శుక్రవారం మధ్యాహ్నము ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గొల్లపల్లి ,బొప్పాపూర్, ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్ ,గ్రామాలలో కురిసిన వర్షానికి కారణంగా రైతుల వరి ధాన్యం కల్లాల్లో ఆరబెట్టుతుండగా ఆకస్మాత్తుగా వర్షానికి తడిసి ముద్దయ్యాయి. దీనివల్ల రంగు మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వము తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి జిల్లా అందే సుభాష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ పలువురు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# మంత్రి అడ్లూరికి వెంటనే క్షమాపణ చెప్పాలి

**ధర్మారం,అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంత్రికి క్షమాపణలు చెప్పకుంటే నిన్ను ఈ రాష్ట్రంలో తిరగనియ్యమని,ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి, ఏఎంసీ డైరెక్టర్ లు కాంపెల్లి రాజేశం,జనగాం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడ తిరుపతి,కాల్వల సతీష్ కుమార్,ఇరుగురాల మహేష్,చొప్పదండి మల్లేశం,ఎదుల్ల అంజయ్య,కాంపెల్లి పోచయ్య,నేరువట్ల మల్లయ్య,బెక్కెం అశోక్,కొత్తూరు మల్లేష్ ,జెరిపోతుల శ్రీకాంత్,బెక్కెం రాజయ్య పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం

**ఎస్సైరాహుల్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో శివరాత్రి నరసయ్య గ్రామం గజ సింగవరం చెందిన శివరాత్రి శీను 28 సంవత్సరాలు కూలి పని చేసుకుంటూ జీవించేవాడు. శుక్రవారం ఉదయం 10 ప్రాంతంలో తన ద్విచక్ర వాహనం పైన ఎల్లారెడ్డిపేటకు వెళ్తూ ఉండగా తిమ్మాపూర్ దర్గా మూలమలుపు వద్దకు చేరుకోగానే అదే సమయంలో ట్రాక్టర్ ట్రాలీ తో వెళుతూ ఉన్నది ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ట్రాలీ వెనక నుండి ఢీకొట్టడంతో శివరాత్రి శ్రీనివాస్ కు తలకు గాయమై అతని 108 అంబులెన్స్ లో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్తూ మార్గమధ్యంలో చనిపోయినట్లు బంధువులు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు .ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీలలో వెండి పతకం



**చొప్పదండి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలలో చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు) విద్యార్థి బి.అక్షయ్ (9వ తరగతి) ద్వితీయ స్థానంతో వెండి పతకాన్ని సాధించాడు. డబ్ల్యు సి పి డి సీనియర్ సిటిజన్ డిపార్ట్మెంట్ జిల్లా స్థాయిలో నషా ముక్త్ భారత్ అభియాన్ అంశం సంబంధించి ఈ పోటీలు నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు. మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాల గురించి సమాజంలో యువకులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని సాధించాడని పేర్కొన్నారు. కరీంనగర్లో జరిగిన ఈ బహుమతి ప్రధానోత్సవం లో నగర పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ విద్యార్థికి బహుమతి ప్రధానం చేశారు . ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ మాట్లాడుతూ ఈ విద్యార్థికి శిక్షణ ఇచ్చి పాఠశాలకు పతకం సాధించేందుకు కృషి చేసిన డ్రాయింగ్ మాస్టర్ కోలపురిచంద్రశేఖర్నుప్రత్యేకంగాఅభినందించారు.ఉపాధ్యాయులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ రూరల్,అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు,శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం చేర్యాల్లో కాల్వ కనకవ్వ, అచ్చ మంజుల, చామనపల్లి భాగ్య, చామనపల్లి



అంజమ్మ, భూసారం స్వరూపకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు వెలిచాల రాజేందర్ రావు తన చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ పదేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.గత బిఆర్ఎస్ పాలకులు పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తామని ఓట్లు వేయించుకొని మోసం చేశారని ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన ఇండ్లు గ్రామ గ్రామానా ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉన్నాయనీ, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మంజూరు చేయడంతో గ్రామ గ్రామానా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. సంబురంగా ఇండ్ల నిర్మాణ పనులు పేదలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలనీ,బిల్లులు వెంట వెంటనే వచ్చేలా తన ముందుండి కృషి చేస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపట్నంలో"విద్యుత్ శాఖబి పొలం బాట"

**చొప్పదండి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలో శుక్రవారం మండల విద్యుత్ అధికారులు "విద్యుత్ శాఖబి పొలం బాట" కార్యక్రమం నిర్వహించారు. ఏఈ చంద్రయ్య మాట్లాడుతూ రైతులకు విద్యుత్ వినియోగంపై తగిన అవగాహన కల్పించారు.



కార్యక్రమంలో రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

**మానకొండూర్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :** మానకొండూరు మండలంలోని వన్నారం గ్రామంలో 20 లక్షలరూపాయల ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధుల తో నూతన గ్రామ పంచాయతి కార్యాలయ భవన నిర్మాణ సముదాయానికి శుక్రవారం గ్రామస్తులు ఘనంగా భూమి పూజ నిర్వహించారు. గ్రామ పంచాయతి స్పెషల్ ఆఫీసర్, మండల పరిషత్ ఏఈ కొమురోజు వెంకన్న, గ్రామ పంచాయతి కార్యదర్శి తంబ ప్రసూన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోసీనియర్ సిటిజన్ పోలాడి రామారావు, మాజీ సర్పంచులు బాకారపు శ్రీనివాస్, మద్దెల లక్ష్మయ్య, పోలాడి కవితా– వంశీధర్ రావు, మాజీ ఉపసర్పంచ్ బాకారపు తిరుపతి, గ్రామ పంచాయతి ఆఫీసర్ కర్ర నర్సయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాకారపు రమేష్, తాళ్లపల్లి కొమురయ్య, తాళ్ళ పల్లి తిరుపతి, జినుక అనిల్ నాయకులు పోలాడి యాదగిరి రావు,పోలాడి జగన్మోహన్ రావు తాళ్ళపల్లి సంపత్, పోలాడి



ప్రభాకర్ రావు, భాకారపు రాములు ఆకునూరి లక్షమయ్య , గ్రామ పంచాయతి ఉద్యోగులు పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విలోచవరంలో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మంథని, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** మంథని మండలం విలువచవరం గ్రామంలో శుక్రవారం సీసీరోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 5 లక్షలు విలోచవరం గ్రామానికి సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల కోసం నిర్మాణం కోసం మంజూరు చేయించగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరం ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, అధ్యక్షుడు మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు.



గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించి మన నియోజకవర్గాన్ని మన గ్రామాల అభివృద్ధి జరగకుండా చేసిందని ఆరోపించారు. మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఈ ప్రాంత ప్రజలకు ఏం అవసరమో చూసి వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం శ్రీధర్ బాబు, శ్రీనుబాబు లు నిత్యం సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని రాజేశం, కోరవేన రవి, రోడ్డ రాజేశ్వరరావు, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## సింగరేణి హై స్కూల్ ను సందర్శించిన ఎడ్యుకేషనల్ జి ఎం

**గోదావరిఖని , అక్టోబర్ 24(ప్రజా జ్యోతి) :** సింగరేణి ఎడ్యుకేషనల్ (కార్పొరేట్) జీఎం వెంకటాచారి గోదావరిఖని సింగరేణి సెక్టార్–2 ఉన్నత పాఠశాలను సందర్శించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి సందర్శనకు వచ్చిన ఆయనకు శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ అండ్ పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి,హెడ్ మాస్టర్ సంతోష్ కుమార్ పూల బోకే అందజేసి శాలువాతో సత్కరించారు.ఈసందర్భంగా సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ అండ్ పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి,హెడ్ మాస్టర్ సంతోష్ తో పాటు ఇతర ఉపాధ్యాయులత సమావేశం నిర్వహించారు.సమస్యలను స్కూల్ కు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సింగరేణి పాఠశాలలో విద్యార్థులఅడ్మిషన్లఉపాధ్యాయులరికార్డులు పరిశీలించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ప్రగతి కోసం ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో



వంద శాతం మంచి ఫలితాలు సాధించాలని, అందుకు తగిన సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒక లక్ష్యం పెట్టుకోవాలని,ఆ లక్ష్య సాధనకోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**మానకొండూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండలం లోని రంగపేట గ్రామంలో శుక్రవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 239 పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరం లో అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్, ఎ ఎం సి వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, రామిడీ సంపత్ రెడ్డి, వైద్య సిబ్బంది రఫుల్ల, మమత, అనిత, కొమురమ్మ, పోచయ్య, మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి

**- ఉద్యోగాలు, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి - మెనూ ప్రకారం భోజనం పెట్టాలి-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**



**తంగళ్ళపల్లి అక్టోబర్ 24:(ప్రజా జ్యోతి):** విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల బోధన ఎలా ఉంది,పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు, ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో తహశీల్దార్ జయంత్ కుమార్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు ఉన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**-ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి-వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి**

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**



**తంగళ్ళపల్లి అక్టోబర్ 24:(ప్రజా జ్యోతి):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు.కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినేష్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

# విక్టోరియా పార్లమెంట్ ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం 'విక్టోరియా పార్లమెంట్'ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ ను వారికి వివరించారు. ట్రాన్స్‌పరెంట్, టెక్నాలజీ-ఎనేబుల్డ్, సిటిజన్-డ్రివెన్ గవర్నెన్స్ మోడల్స్ రూపకల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. తెలంగాణ %-% విక్టోరియా మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని లీతార్లామిస్, షీనా వాట్ తెలిపారు. తెలంగాణ-విక్టోరియా మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# జి ఎస్ టి తగ్గింపు తో రైతులకు ఒక్కో ట్రాక్టర్ పై 40 వేల నుండి లక్ష రూపాయలు ఆదా

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



**చొప్పదండి, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** జీఎస్టీ తగ్గింపు రైతులకు వరంగా మారిందని ,ఒక్కో నూతన ట్రాక్టర్ కొనుగోలు పై ఏడు శాతం పన్నులు తగ్గడంతో ఒక్కో ట్రాక్టర్ పై నలభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ధర తగ్గి రైతులకు మేలు కలుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నిర్వహిస్తున్న జీఎస్టీ సంబరాల మహోత్సవం లో భాగంగా బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి పట్టణంలోని ట్రాక్టర్ షోరూమ్ ను శుక్రవారం సందర్శించారు. నూతన ట్రాక్టర్ కొనుగోలు చేసిన రాగంపేట గ్రామానికి చెందిన సింగసాని కనకయ్య ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అతని అనుభవాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో 19 వేల కోట్ల రూపాయల ఆదా కలుగుతుందని ,తెలంగాణ లో ఉన్న 84 లక్షల కుటుంబాలలో సగటున ఒక్కో కుటుంబానికి ఏటా 10 వేల నుండి 30 వేల రూపాయలు జీఎస్టీ తగ్గింపు తో ఆదా కలుగుతుందని కృష్ణారెడ్డి వివరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, స్థానిక సంస్థల మండల కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, గన్ను నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపల్లి శ్రీనివాస్ , దామర మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి రవి, గుండె వెంకటేష్, గొల్లపల్లి మునీందర్, మేకల రాములు, రాజేశం, సింగసాని నాగయ్య, కొమురయ్య, మల్లేశం, పోచమల్లు, సతీష్, ముత్యాల ప్రకాష్, కత్తెర్ల రాములు, కొమ్మల అంజయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు

**సుల్తానాబాద్, అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14,17 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలబాలికల విభాగంలో ఈ వర్షిత గోల్డ్ మెడల్,అభిజ్ఞ శ్రీ బ్రాంజ్ మెడల్, ఏం సంప్రీత్ బ్రాంజ్ మెడల్ సాధించగా,17 సంవత్సరాల బాలబాలికల విభాగంలో జి సుశాంత్ గోల్డ్ మెడల్, సిహెచ్ ఋషి సిల్వర్ మెడల్, బి మణికంఠ బ్రాంజ్ మెడల్, ఎండీ అష్రఫ్ బ్రాంజ్ మెడల్ సాధించి సత్తా చాటారు.మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఆడటం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని, వేగంగా కదిలే బంతికి ప్రతి స్పందించడం వల్ల నిర్ణయం తీసుకునే సామర్థ్యం మెరుగుపడుతుంది. శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ సతీష్ మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ను సందర్శించిన విద్యార్థులు



**కొడిమ్యాల,అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి):**
పోలీస్ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని విజ్డమ్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిల్లలను ఎస్సై సందీప్,సిబ్బంది స్వాగతించారు.విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో జరిగే దైనందిన కార్యకలాపాలు,శాంతి భద్రతల రక్షణ గురించి తెలిపారు.సీసీ కెమెరాల వినియోగం, చట్టాలు, సైబర్ నేరాలు,ఫోక్సో చట్టం, మాదకద్రవ్యాల వినియోగం వాటి వలన కలిగే అనర్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల ప్రశ్నలకు సిబ్బంది సముచితంతో సమాధానలిచ్చారు.విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్సై కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ అశోక్, చంద్రశేఖర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన బ్రాహ్మణవాడ అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు





**జగిత్యాల టౌన్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల బ్రాహ్మణవాడ విద్యార్థినిలు జగిత్యాల పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా టౌన్ సీఐ పి. కరుణకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మహిళా ఎస్సై వివిధ హోదాలో ఉన్న పోలీసు అధికారులు విద్యార్థులకు మహిళా సమస్యల మీద, షీ టీం, ట్రాఫిక్ సంబంధించి వెపన్స్ హ్యాండ్లింగ్, డైలీ రికార్డ్, వైర్లెస్ కాంటాక్ట్, ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్,డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీతింగ్ అనాలసిస్ వివిధ పలు అంశాలకు సంబంధించి విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు.విద్యార్థులకు ధైర్యంగా వివిధ సమస్యలను ఎదుర్కోవాలని ప్రతి పౌరుడు కూడా యూనిఫాం లేని పోలీసు అధికారి అని మహిళలకు సంబంధించి వివిధ అంశాలను పోలీసు వారి తీసుకుంటున్నటువంటి చర్యలను కార్యక్రమాలను విద్యార్థుల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ పోలీసు అధికారులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**చొప్పదండి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):**చొప్పదండి సామాజిక ఆరోగ్య



కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం కుమ్మరివాడలో వైద్య శిబిరం నిర్వహించారు. ఫీవర్ కేసులకి పరీక్షలు చేసి మాత్రలు పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ కీర్తన మాట్లాడుతూ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్య కేంద్రానికి వచ్చి అన్ని రకాల రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. డాక్టర్ సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్వైజర్లు శ్రీదేవి, జకీర్ హుస్సేన్, ఏఎన్ఎం పుష్పలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా

### బాధిత మైనర్ బాలికకు 04 లక్షల రూపాయలు పరిహారం

**కోరుట్ల ,ప్రతినిధి అక్టోబర్ 24 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన ఓ మైనర్ బాలిక (మానసిక వికలాంగురాలు) ను నిందితుడు టకూర్ అరవింద్ సింగ్ వయస్సు 22 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద 2020 లో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా, అప్పటి కోరుట్ల సి.ఐ రాజశేఖర్ రాజు, ఎస్.ఐ సురేందర్ రెడ్డిలు కేసును విచారణ జరిపారు. విచారణ అనంతరం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకు ఆధారాలు సమర్పించగా, పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా, సాక్షులను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి శుక్రవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, 5000 రూపాయల జరిమాన, బాధిత బాలికకు 04 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని, పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని తెలిపారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రాజశేకర్ రాజు, అప్పటి కోరుట్ల ఎస్.ఐ సురేందర్ రెడ్డి, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ మహేష్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం100% సాధించాలి

### -చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా, విద్యాశాఖ అధికారి కే.రాము తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పది పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతో కూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు.జిల్లాలో 7289 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు.ప్రత్యేక తరగతుల నిర్వహణ, సకాలంలో సిలబస్ పూర్తి, పోషకుల సమావేశముల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఉత్తీర్ణత పెరగడానికి మెరుగైన బోధన అందించాలని తెలిపారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ విజయవంతంగా, శ్రద్ధతో ,బాధ్యతగా అమలు చేయాలని ఎటువంటి విషయాల్లో నిర్లక్ష్యం వహించరాదని ఏదైనా సహకారం ఉంటే తప్పనిసరిగా జిల్లా స్థాయిలో డిఇఓ కి అందజేయాలని వాటిమీద మేము చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఎంఈఓ లు సీక్రెట్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి వారు ఏ అంశాలు వెనుకబడి ఉన్నారో ఆయా అంశాల ప్రకారం ప్రణాళిక తయారు చేసుకొని వాటి పిల్లల మీద తల్లిదండ్రులకు కూడా అవసరమైతే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారిని కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించేలా చూడాలని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం మీ అందరికీ జీరో పర్సెంట్ ఫెయిల్యూర్ టార్గెట్ గా ఉండాలని 100% పాస్ అయ్యేలా బాధ్యత ప్రత్యేకంగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎంఈవోలు అని తెలిపారు మీకు ఎటువంటి ఇంటర్వెన్షన్స్ కావాలన్నా ,బెస్ట్ మెథడ్స్ కావాలన్నా, ఎక్స్పర్ట్ టీచర్స్ కావాలన్నా మీకు ప్రొవైడ్ చేస్తాము కాని 100% రిజల్ట్ తీసుకురవడం మీ అందరి బాధ్యత అని సూచించారు. జాతీయస్థాయిలో జిల్లా స్థానం ర్యాంకింగ్ తక్కువగా ఉందని క్షేత్రస్థాయిలో మీరు చేసే కార్యక్రమాలు తప్పనిసరిగా ఆన్లైన్లో గాని ఆప్లో గాని డాటాని అప్డేట్ చేస్తేనే మన జిల్లాస్థాయి ర్యాంకింగ్ పెరుగుతుంది కాబట్టి అందరు ఎంఈఓ స్కూల్ కాంసెడ్ మాస్టర్లు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు సూచించి ఆ విధంగా అప్డేట్ చేయించగలరని, మధ్యాహ్న భోజన విషయంలో గానీ, టాయిలెట్స్ విషయంలో గానీ, పాఠశాల పరిశుభ్రత అంశాలలో గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అందుకు అందరూ బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణం 4వ వార్డ్లోని కౌసర్ మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగా అభివృద్ధి పనులు పూర్తి అయి నేడు మంజూరురైనా 3,25,000/- చెక్కును శుక్రవారం రోజు మసీదు కమిటీకి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ క్యాదాసు నవీన్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు వచ్చారు వెళ్లారు కానీ మన సంజయ్ అన్న మాత్రమే మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు మసీదు అభివృద్ధి పట్ల ఆయన చూపిన ఆసక్తికి, సహకారానికి మనందరం ఎప్పటికీ సంజయ్ అన్నకు తోడుగా ఉండాలి అని అన్నారు. మసీదు కమిటీ సభ్యులు, మైనారిటీ యువత, మరియు వార్డ్ సభ్యులుసంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.వెంట నాయకులు క్యాదాసు నాగయ్య, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, చెట్పల్లి సుధాకర్, కుసరి అనిల్, ఇర్ఫాన్, గాదె కార్తీక్, మజీద్ కమిటీ సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు

**- మెట్ పల్లి డిఎస్పి రాములు**





కోరుట్లఅక్టోబర్24 ప్రజా జ్యోతిః పోలీస్ అమరవీర ుల సంస్మరణ లో భాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆధ్వర్యం లో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారం లతో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన చేసిన వారికి డిఎస్పి చేతుల మీదుగా పండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరాలలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి ,శ్రీధర్ రెడ్డి , జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**అదనపు కలెక్టర్ లత**



**కొడిమ్యాల,అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యాలయంలోని రిజిస్టర్లను పరిశీలించి సమయానికి వస్తున్నారా లేదా,అర్జీదారులకు సరైన గౌరవం ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారా,సమయపాలన పాటిస్తున్నారా అని ఎమ్మార్వో కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సంగ్రాంపల్లి గ్రామంలో గల కస్తూర్బా పాఠశాలలో వంటశాలను పరిశీలించి అక్కడే భోజనం చేశారు.విద్యార్థులతో మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని,ప్రశ్నించే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్,ఆర్ఐ కరుణాకర్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన జగిత్యాల ఎస్ఎం అకాడమీ విద్యార్థులు



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతిః** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జీ ఫ్) వారి ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలలో జగిత్యాలకు చెందిన గోవు మణిదీప్ రెడ్డి బిడిగె అభిరామ్,మోక్షప్రద అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అంతే కాకుండా జోనల్ స్థాయిలోనే జగిత్యాల జిల్లా ఓవరాల్ సెకండ్ ఛాంపియన్గా నిలిచి జగిత్యాల జిల్లా ప్రజలు గర్వపడే విధంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎస్ఎం అకాడమీ జనరల్ సెక్రటరీ కోచ్ పోడేటి శ్రీకాంత్ తో పాటు జగిత్యాల జిల్లా ఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీ సభ్యులు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## మాదకద్రవ్యాల పై ప్రత్యేక తనిఖీలు చేపట్టిన పట్టణ పోలీసులు




**మెట్ పల్లి ప్రతినిధి, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:** మత్తు పదార్థాల వ్యసనానికి దూరంగా ఉండాలని మెట్ పల్లి సీఐ అనిల్ సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం మెట్ పల్లి బస్టాండ్ లో మాదకద్రవ్యాలను గుర్తించే ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్తో పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా బస్ స్టాండ్ లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత బ్యాగుల వద్ద పోలీసులు తనిఖీలు చేశారు. అనంతరం సీఐ అనిల్ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల కోసం ఈ శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తిస్తాయని తెలిపారు. గంజాయి మాదకద్రవ్యాలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించడం వంటివి నేరమని, పోలీసు తనిఖీల్లో పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదవుతాయని అన్నారు. ఈ కారణంగా ఎంతో భవిష్యత్తు ఉన్న యువత ఆశలు నిర్వీర్యం అవుతాయన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాగా ఈ తనిఖీలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ తనిఖీల్లో మెట్ పల్లి ఎస్సై పబ్బా కిరణ్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గంజాయి అమ్మిన వ్యక్తులకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష

**తక్కువ సమయంలో ఎక్కువ పైసల ఆశతో చిక్కుల్లో పడ్డ నిందితులు**

**ఈ కేసులో కృషిచేసిన పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**సమాజాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి పోలీస్ అధికారుల సూచన**

**మెట్ పల్లి ప్రతినిధి,అక్టోబర్24, ప్రజా జ్యోతి:** డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల లో గంజాయి పెంపకం, సరఫరా, అమ్మకానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు కోర్టు 7 సంవత్సరాల జైలు శిక్ష , చెరో 20 వేల రూపాయల జరిమానా విధించింది. ఈ కేసులో మొదటి నిందితుడు ఏ 1 గిద్దె వినోద్ , ఇబ్రహీంపట్నం మండలానికి చెందినవాడు. రెండవ నిందితుడు ఏ 2 జాధవ్ రంజిత్ , నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలం, సిర్పెల్లి గ్రామానికి చెందినవాడు.ఈ ఇద్దరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా పెంచి, సరఫరా చేసి, అమ్మకానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో 20 వేల రూపాయల జరిమానా విధించారు.ఈ తీర్పు ద్వారా గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టమైంది. ప్రజలు, ముఖ్యంగా యువత, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. చట్టాన్ని గౌరవించి సమాజాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి.కేసు వివరాలు:2021 అక్టోబర్ 25నా, వర్షకొండ గ్రామ శివారులోని సబ్స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్ఐ శ్రీమతి ఎం. రాజప్రమీలా కి అందింది. వెంటనే ఆమె, గెజిటెడ్ అధికారి అయిన అప్పటి తహసీల్దార్ ని సమాచారం ఇచ్చి, పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా నిలబడి ఉండగా, వారిని అదుపులోకి తీసుకొని, తహసీల్దార్ సమక్షంలో వారి వద్ద నుండి మొత్తం2200 గ్రాముల గంజాయి, కారు, మరియు రూ.5000 నగదు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు గిద్దె వినోద్ మరియు జాధవ్ రంజిత్ గంజాయిని అక్రమంగా వ్యాపారం చేయడంలో నిమగ్నమయ్యారు. మొదటి నిందితుడు ఏ 1 గిద్దె వినోద్, తరచుగా ఏ 2 జాధవ్ రంజిత్ నుండి గంజాయి కొనుగోలు చేసి, దాన్ని ఎక్కువ ధరకు ఇబ్రహీంపట్నం, మెట్పల్లి పరిసర ప్రాంతాలలో అమ్మేవాడు. అతనిపై ఇప్పటికే మూడు గంజాయి కేసులు మరియు ఇతర నేర కేసులు నమోదై ఉన్నాయి. ఈ ఇద్దరు వ్యక్తులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, గంజాయిని ఒక వ్యాపారంగా మార్చుకున్నారు.వీరి చర్యలు చట్టవిరుద్ధమైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవిగా పరిగణించబడతాయి. ఈ కేసు ద్వారా మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో స్పష్టమవుతుంది. ఇటువంటి అక్రమ మార్గాలను ఎంచుకోవడం వల్ల చివరికి శిక్షలే ఎదురవుతాయి. ఈ కేసులో సేకరించిన ఆధారాలు, నిందితుల ఒప్పుకోలు ఆధారంగా, జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ ఇద్దరు నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో 20 వేల రూపాయల జరిమానా విధించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను , ఇబ్రహీంపట్నం ఎస్ఐ శ్రీమతి. రాజప్రమీలా, పి.పి. కే. మల్లికార్జున్, సి. ఎం. ఎస్. ఎస్సై. ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ టి. రంజిత్ మరియు సి. ఎం. ఎస్. కానిస్టేబుల్ రాజు లని, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి పండించడం, అమ్మకం, సరఫరా చేయడం చట్టవిరుద్ధం.ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి.ప్రత్యేకంగా విద్యార్థులు ఇటువంటి దారుణమైన చర్యలకు దూరంగా ఉండాలి.సమాజాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి.

# జోరుగా అనుమతి లేని బోరు బావుల తవ్వకాలు

**- జాడలేని తక్కువ నీటి లభ్యత ఉన్న గ్రామాల జాబితా- అధికారుల నిర్లక్ష్యం భూగర్భ జలాలకు ముప్పు**

**- ఫిర్యాదుతో అనుమతి లేని బోరు మోటర్ సీజ్**





**రామగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి) :** సాగు, తాగునీటి అవసరాల పేరుతో రైతులు, ఇతరులు ఎక్కడ పడితే అక్కడ బోర్లు వేస్తున్నారు. భూగర్భ జలాల లభ్యతను పట్టించుకోకుండా వందల అడుగుల లోతు వరకు తవ్వడం పెరిగిపోతోంది. దీంతో డ్రిల్లింగ్ చేసిన వాటిలో 70శాతం పైగా బోర్లు విఫలమవుతున్నాయి. ఫలితంగా రైతులు అప్పుల పాలవుతూ, ఆర్థికంగా కుంగిపోతున్నారు. కానీ భూగర్భ జలాల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. **జాడలేని తక్కువ నీటి లభ్యత ఉన్న గ్రామాల జాబితా :** నిబంధనల ప్రకారం ప్రతి మండలంలో భూగర్భ జలాల లభ్యతపై అధికారులు ఏటా పరీక్షలు నిర్వహించి, తక్కువ నీటి లభ్యత ఉన్న గ్రామాల జాబితా ప్రకటించాలి. ఆ ప్రాంతాల్లో కొత్త బోర్లు తవ్వకూడదనే ఆంక్షలు విధించాలి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఈ పరీక్షలు అసలు జరగడం లేదు. దీనివల్ల నీటి మట్టం నిరంతరం పడిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. **ఇష్టారాజ్యంగా బోర్ వెల్స్ :** బోరు వేయాలంటే రెవెన్యూ శాఖ అనుమతి తప్పనిసరి. మీ సేవ ద్వారా చలానా తీసి, సంబంధిత అధికారుల ధ్రువీకరణ అవసరం. కానీ అనుమతులుతీసుకోకుండానేబోర్లువేయడంసాధారణమైపోయింది . రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి బోరు లారీలు వచ్చి గ్రామాల్లో బోర్లు వేస్తున్నా అధికారులు కనీసం తనిఖీ చేయడం లేదు. **ఫిర్యాదుతో బోరు మోటారు సీజ్ :** రామగిరి మండలం బేగంపేట్ శివారులో మాత్రం ఒక ఉదాహరణగా అధికారుల కదలిక కనిపించింది. ఆదివారపేటకు చెందిన ఏలువాక శంకరయ్య అనుమతి లేకుండా బోరు వేసినందుకు బాధితుడు వెంకటేష్ ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ, జలభూగర్భ శాఖల అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి బోరును సీజ్ చేశారు. తహసిల్దార్ సుమన్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేష్ బోరు మోటార్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. **ఫిర్యాదు వస్తేనే చర్యలా! :**గ్రామాల్లో వందల సంఖ్యలో బోర్లు అనుమతి లేకుండా తవ్వబడుతున్నా, ఒక్క ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రమే స్పందించడం వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని పలువురు అసహన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చట్టం అమలు చేయడంలో సడలింపులు ఇవ్వడం వల్లే భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. అనుమతుల్లేని బోరు తవ్వకాలను అదుపు చేయకపోతే రాబోయే కాలంలో నీటి సంక్షోభం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బోర్లు తవ్వరాదని, భూగర్భ జలాల పరిరక్షణ కోసం కఠినంగా చట్టాలను అమలు చేయాలని పలువురు పర్యావరణ సంఘ ప్రతినిధులు, విద్యావంతులు కోరుతున్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, నీరు, టెంట్ వసతి కల్పించాలి**

**-గన్ని సంచులు, టార్పాలిన్ సమస్యలు రాకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్-వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ - 24 (ప్రజా జ్యోతి ) :** ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఏసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాడుతున్న నలుగురిపై కేసు నమోదు

**మంథని ఎస్ఐ దేగా రమేష్**




**మంథని, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగపురి శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ దేగా రమేష్ తెలిపారు. శుక్రవారం గంగపురి శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి మూడు పత్తాలు ఆడుతున్నారని సమాచారంతో అక్కడికి సిబ్బందితో కలిసి వెళ్ళామన్నారు. అక్కడ మూడు పత్తాలు ఆడుతున్న గంగపురికి చెందిన మేడిశెట్టి సతీష్, ఒగ్గం అజయ్, దూడపాక రాజశేఖర్, ఎరుకల శేఖర్ లను పట్టుకున్నామన్నారు. వారి వద్ద ఉన్న 8150 రూపాయలు, 4 మొబైల్ ఫోన్స్, 52 ప్లేయింగ్ కార్డ్స్ ను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా డబ్బులు పెట్టి పత్తాలు ఆడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ హెచ్చరించారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో దొంగల బీభత్సం

**రఘునాథపల్లి, అక్టోబర్ 24 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి దొంగల బీభత్సం వ్యాపారవేత్త బచ్చు వేణు, బచ్చు మురళి తన సోదరి ఇంటికి వెళ్ళింది గమనించిన దొంగలు బీరువాలో ఉన్న 20వేల రూపాయలు, వెండి కాయిన్స్ దొంగిలించినారు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలపక సమాచారం అందుకున్న పోలీసులు బచ్చు వేణు, మురళి నీ విచరించి కేసు నమోదు చేసినారు. మరియు పద్మ మెడికల్ షాపు ముందు ఉన్న పాశం బన్నీ టీఎస్ 07 ఎఫ్ఎం 0161కెటిఎమ్ బైకును దొంగిలించినారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై డి నరేష్ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూవాలిజిక్స్ బయోటెక్స్,ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

**సీడ్ పేరుతో నట్టేట ముంచారు**

**పర్వతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):**మండలం కేంద్రంలో జూవాలిజిక్స్ బయోటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీడ్ పేరుతో రైతులను నట్టేట ముంచారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 200 మంది రైతులకు దివ్య జ్యోతి, ఆశాజ్యోతి%జీ-జీవీ%25 4772,4763,4791 సీడ్ పేరుతో కంపెనీ వారు విత్తనాలను మహింద్రా సిడ్స్ పేరుతో అమ్మారు... కాని మహింద్ర అగ్రో సిడ్ కు సంబంధించది కాదని అన్నారు,దివ్య జ్యోతి, ఆశాజ్యోతి%జీ-జీవీ%25 ఆ సీడ్ తో వరి పండించిన పంటను వారే పుష్కర్ అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా ఏడు నెలలుగా 200 మంది రైతులకు సంబంధించి రూ. 1.30 కోట్లకు గాను రూ.60 లక్షల వరకు చెల్లించారని, మిగతా రూ.70 లక్షలు చెల్లించకుండా నేడు రేపు అంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. గతంలో ఒకసారి వచ్చి రైతులకు సమయం పెట్టి ఆ సమయానికి కూడా డబ్బులు కట్టలేదని వాపోతున్నారు. .

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ఎస్.టి.ఈ.ఎం-60 శిబిరం సందర్శన

**హనుమకొండ, అక్టోబర్ 24:(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఐ.ఎ.ఎస్., శుక్రవారం ఐటీడీఏ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్.టి.ఈ.ఎం-60 శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరంలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఐఐటి, ఎంబీబీఎస్ ప్రవేశాల కోసం అవసరమైన జేఈఈ, ఎన్ఈఈటీ పరీక్షల సన్నద్ధతకై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.ఈ సందర్శన సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి, టైం టేబుల్, భోజన-నివాస ఏర్పాట్లు, అభ్యాస నిర్వహణ కార్యక్రమం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే స్టడీ మెటీరియల్, సిలబస్ పూర్తి స్థాయి, పరీక్షల నిర్వహణ, ప్రశ్నపత్రాల తయారీ విధానం, బాలురు - బాలికల వసతిగృహాల సదుపాయాల గురించి కూడా విచారించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డీటీడీఓ హనుమకొండ ప్రేమకళ, ఆర్‌సీఓ డీఎస్. వెంకన్న, ప్రిన్సిపల్ టి డబ్ల్యూ స్టడీ సర్కిల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.